

విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు, కార్పొరేటర్ శ్రీనివాసరావు

విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు

కేపీహెచ్‌బీకాలనీ, సెప్టెంబరు 6 (ఆంధ్రజ్యోతి): స్నేహపూర్వక వాతావరణంలో విద్యార్థులు బాగా చదివి తల్లిదండ్రులు, కాలనీకి మంచి పేరు తీసుకురావడం పట్ల సంతోషంగా ఉందని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. శనివారం కేపీహెచ్‌బీ తొమ్మిదో ఫేజ్‌లోని విజయగణపతి ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో పది, ఇంటర్‌లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావుతో కలిసి ఎమ్మెల్యే ప్రతిభా పురస్కారాలు అందజేశారు. వినాయక చవితి ఉత్సవాల నేపథ్యంలో విద్యార్థుల్లో స్నేహపూర్వక పోటీ ఉండేలా చూడటం, ప్రతిభ కనబర్చిన వారిని ప్రోత్సహించడం మంచి పరిణామమని కమిటీ ప్రతినిధులను ఎమ్మెల్యే అభినందించారు.



లక్కీడ్రా తీస్తున్న కార్పొరేటర్ నర్సింహయాదవ్

గణేశ్ మండపం వద్ద లక్కీడ్రా

ఓల్డుబోయినపల్లి, సెప్టెంబర్ 6(ఆంధ్రజ్యోతి): ఓల్డుబోయినపల్లి అంజయ్యనగర్ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పంచముఖ వినాయకుడి మండపంలో లక్కీ డ్రా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఓల్డుబోయినపల్లి కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్ ముఖ్య అతిథిగా హాజరై డ్రాతీసి విజేతలకు బహుమతులు అందజేశారు. మొదటి బహుమతి హోండా యాక్టివా నరేశ్ దక్కించుకోగా, రెండవ బహుమతి 2.5 గ్రాముల బంగారాన్ని పి.అంజి దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బీజేపీ నాయకుడు భానుక మల్లికార్జున్, బీఆర్ఎస్ నాయకులు మక్కల నర్సింగ్‌రావు, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.



అనంత పద్మనాభస్వామి వ్రతంలో పాల్గొన్న భక్తులు

ఘనంగా అనంత పద్మనాభస్వామి వ్రతాలు

భెల్‌కాలనీ, సెప్టెంబరు 6(ఆంధ్రజ్యోతి): బీహెచ్ఈఎల్ టౌన్‌షిప్‌లోని సాయిబాబా ఆలయం, వెంకటేశ్వరస్వామి దేవాలయాల్లో శనివారం అనంత పద్మనాభ చతుర్థి పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాల్లో విశేష పూజలు, సామూహిక అనంత పద్మనాభస్వామి వ్రతాలు జరిగాయి. శ్రీనివాసుడి ఆలయంలో ఉదయం స్వామివారికి నిత్య అభిషేకం, అర్చనలతో పాటు విశేష హోమం నిర్వహించగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, సెప్టెంబరు 6 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతు బజార్‌లో ధరలు (కిలో, రూపాయల్లో) ఇలా ఉన్నాయి. టమోటా 23, వంకాయ 35, బెండకాయ 35, పచ్చి మిర్చి 45, బజ్జీ మిర్చి 40, కాకరకాయ 23, బీరకాయ 35, క్యాబేజీ 11, బీన్స్ 50, క్యారెట్ 40, గోబి పువ్వు 25, దొండ కాయ 40, చిక్కుడు కాయ 45, గోరు చిక్కుడు 35, బీట్‌రూట్ 21, క్యాప్సికం 53, ఆలుగడ్డ 23, కీర 15, దోసకాయ 16, సొరకాయ 20, పొట్లకాయ 23, కంద 40, ఉల్లిపొరక 40, ఉల్లిగడ్డ 24, మామిడి కాయ 15-20, అరటికాయ 8-9, చామగడ్డ 21, ముల్లంగి 6-8, చిలగడ దుంప 40, గుమ్మడికాయ 30, నిమ్మకాయలు 20-24, మునగ కాయలు 6-8, పచ్చిబఠాణి 40, బొప్పాయి 40, పుట్టగొడుగులు 40, ఎండు మిర్చి 160, అల్లం 120, వెల్లుల్లి 160, చింత పండు 160, పండు మిర్చి 80, ఉసిరి 105, కరివేపాకు 60, పర్వల్ రూ.60, పల్లికాయ 50, లోబా 23, ఆ కాకరకాయ 60. పైన పేర్కొన్న ధరలు ఈ రోజు ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

ఉత్సాహంగా గణేశుడి లడ్డూ వేలాలు



అల్లాపూర్ డివిజన్ గాయత్రీనగర్‌లో రూ.3 లక్షలకు లడ్డూను దక్కించుకున్న బాబారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి ద్వయం



మూసాపేట నవయుగ యూత్ అసోసియేషన్ గణనాథుని లడ్డూను రూ.2.21లక్షలకు దక్కించుకున్న మాజీ కార్పొరేటర్ శ్రవణ్‌కుమార్



అల్లాపూర్ డివిజన్ వి.రామారావు నగర్‌లో గణేష్ లడ్డూను రూ.1.63లక్షలకు కైవసం చేసుకున్న శ్రీరాములును సన్మానించిన మండపం నిర్వాహకులు



కైత్లాపూర్ పరిధిలోని రాఘవేంద్ర కాలనీలో ఏర్పాటు చేసిన గణనాథుడి లడ్డూను రూ.3.06లక్షలకు కైవసం చేసుకున్న శైలా



మూసాపేట హనుమాన్‌చౌక్ గణపతి లడ్డూను రూ.4.5 లక్షలకు దక్కించుకున్న రేవంత్, శ్రీకాంత్



కూకట్‌పల్లి బీజేపీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన గణపతి లడ్డూను రూ.5.1లక్షలకు దక్కించుకున్న రంబప్పగారి ఆంజనేయులు



నిజాంపేట ఎక్స్‌రోడ్ ఎదురుగా ఉన్న సర్దార్ పటేల్ నగర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలోని గణపతి లడ్డూను రూ.7లక్షలకు కైవసం చేసుకున్న పి.వి.రమణారెడ్డి

కేపీహెచ్‌బీకాలనీ, సెప్టెంబరు 6 (ఆంధ్రజ్యోతి): వినాయకచవితి నవరాత్రుల ఉత్సవాలు చివరిదశకు చేరుకోవడంతో గణపతి మండపాల వద్ద శనివారం లడ్డూ వేలాలు జోరుగా సాగాయి. లక్షల రూపాయలకు గణేశుడి లడ్డూ ప్రసాదాన్ని దక్కించుకునేందుకు భారీ పోటీ నెలకొంది. ఈ క్రమంలో కైత్లాపూర్ మెయిన్‌రోడ్డు సేవాలా నగర్‌లో సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి లడ్డూను రూ.10.02లక్షలకు ఎస్.కృష్ణ కైవసం చేసుకున్నారు. ఉత్సవ కమిటీ ప్రతినిధులు ఆయన్ను ఘనంగా సత్కరించారు. తనకు వ్యాపారంలో కలిసి వస్తుందనే నమ్మకంతోనే గణపతి లడ్డూను పాడుకున్నట్లు ఆయన చెప్పారు.

కూకట్‌పల్లిలో..

కూకట్‌పల్లి, సెప్టెంబరు 6 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి వినాయక భక్త బృందం వారు గత 50ఏళ్లుగా బీజేపీ కార్యాలయం వద్ద వినాయకుడిని ఏర్పాటు చేస్తున్నారు. చైర్మన్ నాయి సూర్యప్రకాశ్‌రావు, కన్వీనర్ చౌదరి సూర్యారావు, కోశాధికారి అర్చనపల్లి సూర్యారావు, పాపారావు, శ్రీనివాస్‌గౌడ్‌ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడి లడ్డూను రంబప్పగారి ఆంజనేయులు రూ.5లక్షల 10వేలకు దక్కించుకున్నారు.



కేపీహెచ్‌బీ టెంపుల్ బస్టాపులో వీఎం రంగా వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి లడ్డూను వేలంలో రూ.1.2లక్షలకు కైవసం చేసుకున్న కాపు సంఘం నాయకుడు అందె శ్రీరామమూర్తి



మూసాపేట్ ముష్కిపేట్ చిత్తారమ్మ ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసి లంబోదరుడి లడ్డూను రూ.2.01లక్షలకు దక్కించుకున్న శ్రీనివాస్

తండ్రి కార్మికుడు.. తనయుడు పైలట్

19 ఏళ్లకే కమర్షియల్ పైలట్‌గా అర్హత సాధించిన అభిలాష్

భెల్‌కాలనీ, సెప్టెంబరు 6 (ఆంధ్రజ్యోతి): కృషి, పట్టుదల ఉంటే సాధించలేనిది ఏదీ ఉండదని నిరూపించాడు 19ఏళ్ల యువకుడు. కఠినమైన శిక్షణను పూర్తి చేసి 19 ఏళ్లకే కమర్షియల్ పైలట్‌గా అర్హత సాధించాడు. మెదక్ జిల్లా దుబ్బాక మండలం లచ్చపేట గ్రామానికి చెందిన శ్రీనివాస్ బీహెచ్ఈఎల్ పరిశ్రమలోని 01 బ్లాక్ రోటర్ షాప్ విభాగంలో పనిచేస్తున్నారు. శ్రీనివాస్ పెద్ద కుమారుడు అభిలాష్(19) బీహెచ్ఈఎల్ టౌన్‌షిప్‌లోని భారతీయ విద్యాభవన్స్ పాఠశాలలో పదవ తరగతి వరకు చదివి అనంతరం శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో 2023లో ఎంపీసీ పూర్తి చేశాడు.చిన్నతనం నుంచే హుషారుగా ఉంటూ క్రీడల్లో సత్తాచాటడంతో పాటు అన్ని రంగాలపై ఆశక్తి కనబర్చడంతో తల్లిదండ్రులు సైతం ప్రోత్సహించారు. దీంతో క్రికెట్‌లో రాష్ట్ర స్థాయిలో మంచి గుర్తింపు సాధించాడు. కాగా పైలట్ దుస్తులు, ఆ దర్పం, నిత్యం ఎగురుతున్న విమానాలను చూడడం, ప్రతీ ఒక్కరు పైలట్‌లను గొప్పగా గౌరవించడం చిన్నతనం నుండే అభిలాష్‌ను ఆకర్షించింది.



పైలట్ బ్యాడ్జ్‌ను అందిస్తున్న శిక్షణ కేంద్రం నిర్వాహకులు



తల్లిదండ్రులతో అభిలాష్

ప్రోత్సహించిన తల్లిదండ్రులు

ఆకాంక్షను నరవేర్చేందుకు తల్లిదండ్రులు సహకరించి ప్రోత్సహించడంతో నేడు కమర్షియల్ పైలట్‌గా అర్హత సాధించాడు. డీజీసీఏ(డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్) నిర్వహించిన అర్హత పరీక్షలను రాసి ఉత్తీర్ణత సాధించాడు. కమర్షియల్ పైలట్ కావాలంటే సివిల్ ఏవియేషన్ జనరల్ పెట్టే పరీక్షలు పాసవ్వడంతో పాటు శారీరక, మానసిక పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించాలి. దీంతో శ్రీలంక దేశంలో పేరొందిన రెడ్ బెర్డ్ ఏవియేషన్ అకాడమీలో శిక్షణలో చేరాడు. దియారీ పూర్తి చేశాక, విమానం నడిపే అనుభవం కోసం రెడ్‌బర్డ్ ఏవియేషన్ అకాడమీలో చేరి 15నెలల పాటు శిక్షణ తీసుకుని 200గంటల పాటు విమానం నడిపే అనుభవాన్ని సాధించాడు. చివరగా ఎగ్జామ్ రాసి 200గంటల ఫ్లయింగ్ అవర్స్‌తో కమర్షియల్ పైలెట్‌గా అర్హతను సాధించాడు. కార్మికుడి కుమారుడు చిన్నవయస్సులోనే పైలెట్‌గా విజయం సాధించడం పట్ల బీహెచ్ఈఎల్ యాజమాన్యం, తోటి కార్మికులు అభినందనలు తెలిపారు. అభిలాష్ సాధించిన విజయానికి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.



ఉత్పత్తులను పరిశీలిస్తున్న సందర్శకులు

ఆకట్టుకుంటున్న కళా సిల్క్స్ చేనేత వస్త్ర ప్రదర్శన

హైదరాబాద్ సిటీ, సెప్టెంబరు 6 (ఆంధ్రజ్యోతి): ప్రతి ఒక్కరూ చేనేత వస్త్రాలను ధరించి చేనేత కార్మికులకు చేయూతనందించాల్సిన అవసరం ఉందని కళా సిల్క్స్ నిర్వాహకులు వినోద్ నేగి అన్నారు. మోతీనగర్ కమ్యూనిటీ హాల్‌లో ఏర్పాటు చేసిన కళా సిల్క్స్ హస్తకళా చేనేత ప్రదర్శనకు స్థానికుల నుంచి విశేష స్పందన లభిస్తోందని ఆయన పేర్కొన్నారు. మంగళగిరి, ఉప్పాడ, వెంకటగిరి, భాగల్‌పూర్, కాంతావర్క్స్, హ్యాండ్ బ్లాక్, ప్రింటెడ్ శారీస్, లినెన్ శారీస్, కళంకారి, బెంగాల్ కాటన్, లేడీస్ ఫ్యాన్సీ టాప్స్, డిజైనర్ జాకెట్‌లు, లక్నోచికాన్, బనారస్ శారీస్, ఖాదీ మెటీరియల్, వన్‌గ్రామ్ గోల్డ్ జువెలరీ వంటివి మహిళలను విశేషంగా ఆకట్టుకుంటున్నట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా 14 నగరాలకు చెందిన చేనేతకారులు తమ ఉత్పత్తులను 70కి పైగా స్టాల్స్‌లో వినియోగదారులకు అందుబాటులో ఉంచారన్నారు. ప్రదర్శన ప్రవేశం ఉచితమని, మరో వారం రోజుల్లో ప్రదర్శన ముగుస్తుందని నిర్వాహకులు వినోద్ నేగి తెలిపారు.



హనుమాన్‌నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద భోజనం వడ్డిస్తున్న ఎంపీ ఈటల రాజేందర్



వివేకానందనగర్ సుమిత్రనగర్‌లో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



గచ్చిబౌలిలో గణపతి పూజల్లో పాల్గొన్న కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి

భక్తిశ్రద్ధలతో గణనాథుడికి పూజలు

హైదర్‌నగర్, సెప్టెంబరు 6(ఆంధ్రజ్యోతి): గణేశ్ నవరాత్రి వేడుకల్లో భాగంగా గణనాథుడికి ప్రజలు భక్తిశ్రద్ధలతో పూజలు చేస్తున్నారు. నిమజ్జనాలు, అన్నదాన కార్యక్రమాలు, లడ్డూ వేలాలతో ఎక్కడ చూసినా సందడి వాతావరణం నెలకొంది. వివేకానందనగర్ ఈనాడు కాలనీలో రాష్ట్ర ఓసీ సంఘం ప్రధాన కార్యదర్శి భాస్కర్‌రెడ్డి గణనాథుడికి ప్రత్యేక పూజలు చేశారు. ఆల్విన్‌కాలనీ డివిజన్‌లో కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్, వివేకానందనగర్ సుమిత్రనగర్‌లో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పూజలు చేశారు. చైతన్యనగర్‌లో గణనాథుడి మండపంలో నిర్వహించిన కుంకుమార్చన కార్యక్రమంలో కార్పొరేటర్ మాధరం రోజాదేవి, ఆదిత్యనగర్‌లో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఎర్రబెల్లి సతీష్‌రావు స్వామివారికి పూజలు చేశారు.



కోమటిబస్తీలో గణనాథుడి పూజల్లో పాల్గొన్న కార్పొరేటర్ రవీందర్‌రెడ్డి



వివేకానందనగర్ ఈనాడు కాలనీలో గణపతి మండపం వద్ద భక్తులకు భోజనం వడిస్తున్న రాష్ట్ర ఓసీ సంఘం ప్రధాన కార్యదర్శి భాస్కర్‌రెడ్డి



అల్లాపూర్ డివిజన్ రాజీవ్ గాంధీ నగర్‌లో బీజేపీ నేత అమ్రేష్ రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన వినాయక పూజల్లో పాల్గొన్న మూసాపేట్ కార్పొరేటర్ మహేందర్



ఆల్విన్‌కాలనీ చక్రధారికాలనీలో గణనాథుడి పూజల్లో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకుడు ఎర్రబెల్లి సతీష్‌రావు



జగద్గిరిగుట్టలో గణనాథుడి పూజల్లో పాల్గొన్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్



చైతన్యనగర్‌లో కుంకుమార్చనలో పాల్గొన్న కార్పొరేటర్ మాధవరం రోజాదేవి

నిమజ్జనానికి తరలిన గణనాథులు

కేపీహెచ్‌బీ కాలనీ, సెప్టెంబరు 6 (ఆంధ్రజ్యోతి): వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా మండపాల్లో పూజలు అందుకున్న గణనాథులు గంగమ్మ ఒడికి చేరుతున్నారు. కూకట్‌పల్లి ఐడీఎల్ ట్యాంక్ మార్గం భక్తులతో కిక్కిరిసిపోయింది. శనివారం రాత్రి 8 గంటల వరకు వెయ్యిలోపు విగ్రహాలు రాగా, ఆ తర్వాత నుంచి భారీ సంఖ్యలో క్యూ కట్టాయి మూసాపేట్ 32 అడుగుల భారీ గణనాథుడు శోభాయాత్ర కనుల పండుగలా సాగింది. ఇక కూకట్‌పల్లి వై జంక్షన్, బీజేపీ ఆఫీస్ వైపు నుంచి వందలాది విగ్రహాలు నిమజ్జనానికి క్యూ కట్టాయి. భక్తులు ఫొటోలు దిగుతూ, బై బై గణేషా అంటూ నినాదాలు చేశారు. ఆదివారం మధ్యాహ్నం దాకా నిర్విరామంగా నిమజ్జనం జరగనుంది. గతేడాది 29 వేల విగ్రహాల నిమజ్జనం జరగగా, ఈ సారి ఎన్ని అన్నది తేలాల్సి ఉంది.



నిమజ్జనానికి తరలివెళ్తున్న గణనాథులు



నిమజ్జనానికి వెళ్తున్న భారీ గణేశుడు

గంగమ్మ ఒడికి గణనాథుడు

భక్తిశ్రద్ధలతో వినాయకుడి నిమజ్జనం

వినాయక నవరాత్రి ఉత్సవాలు శనివారంతో ఘనంగా ముగిశాయి. కుత్బులాపూర్ నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన మండపాల్లో 11 రోజుల పాటు విశేష పూజలందుకున్న గణనాథుడిని ఉత్సవాల నిర్వాహకులు గంగమ్మ ఒడికి చేర్చారు. అంతకు ముందు మండపాల వద్ద భక్తులకు అన్నదానం చేసి, గణేశ్ లడ్డూలను వేలం వేశారు. భక్తులు పోటా పోటీగా వేలం పాటలో పాల్గొని లడ్డూలను కైవసం చేసుకున్నారు. అనంతరం భక్తులు జైబోలో గణేశ్ మహరాజ్‌కీ జై అంటూ... తీన్మార్ నృత్యాలు, బ్యాండ్ మేళాల మధ్య పార్వతీపుత్రుడిని చెరువుల వద్దకు తరలించి భక్తిశ్రద్ధలతో నిమజ్జనం చేశారు.

- కుత్బుల్లాపూర్ జోన్ బృందం, సెప్టెంబరు 6 (ఆంధ్రజ్యోతి)


ఆటోలో గణేశుడిని నిమజ్జనానికి తరలిస్తున్న భక్తులు


కట్టమైసమ్మ చెరువు వద్ద క్రేన్ సాయంతో గణపతిని నిమజ్జనం చేస్తున్న సిబ్బంది, భక్తులు


రంగారెడ్డినగర్‌లో గణేశుడిని దర్శించుకున్న మహిళలు


షాపూర్‌నగర్‌లో మూడు చక్రాల సైకిల్‌పై వినాయకుడిని నిమజ్జనానికి తరలిస్తున్న బాలుడు


బాలాజీ కాలనీలోని గణేశుడి దర్శించుకున్న కాంగ్రెస్ నాయకుడు కొలన్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు


కుత్బుల్లాపూర్‌లో జైభీమ్ యూత్ అసోసియేషన్ మండపంలో పూజలు చేసిన ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీసీసీ మాజీ అధ్యక్షుడు కేఎం ప్రతాప్‌గౌడ్ తదితరులు

బాచుపల్లిలో రూ.3.60 లక్షలు పలికిన లడ్డూ

నిజాంపేట, సెప్టెంబరు 6 (ఆంధ్రజ్యోతి): బాచుపల్లిలో గణేష్ లడ్డు రికార్డు స్థాయిలో ధర పలికింది. బాచుపల్లి కేవీఆర్ రెయిన్‌బో కాలనీలో శనివారం గణేష్ లడ్డు వేలం నిర్వహించగా, సత్యారెడ్డి రూ.3.60 లక్షలకు సొంతం చేసుకున్నారు. గతేడాది ఇదే లడ్డూ 2.20 లక్షలు పలికింది. ఇలా ఉండగా, చిన్న లడ్డూను లక్షా వెయ్యి రూపాయలకు లత అనే భక్తురాలు దక్కించుకున్నారు. వేలంను కాలనీ అధ్యక్ష, కార్యదర్శులు ప్రభాకర్‌రెడ్డి, ప్రసాద్ పర్యవేక్షించారు.


జీడిమెట్ల డివిజన్ బృందావన్ కాలనీలో రూ.2,52,000 వేలకు లడ్డూను దక్కించుకున్న కాలనీ అధ్యక్షుడు సరితారవిగౌడ్ దంపతులు


ఊరచెరువులో నిమజ్జనం చేసేందుకు వచ్చిన దంపతులు



బాచుపల్లి చెరువు వద్ద నిమజ్జన ఏర్పాట్లను పరిశీలిస్తున్న భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి కుత్బుల్లాపూర్ అసెంబ్లీ కో- కన్వీనర్ ఆకుల సతీష్


వాజ్‌పేయినగర్‌లో అన్నదానం చేస్తున్న మహిళలు

ప్రశాంతంగా నిమజ్జనం

గాజులరామారం, సెప్టెంబరు 6 (ఆంధ్రజ్యోతి) : సూరారం కట్టమైసమ్మ చెరువు వద్ద ప్రశాంతంగా వినాయక నిమజన కార్యక్రమం జరిగిందని సూరారం సీఐ సుధీర్ కృష్ణ, జీడిమెట్ల ట్రాఫిక్ సీఐ శ్రీనివాసులు తెలిపారు. మేడ్చల్ ఏసీపీ శంకర్‌రెడ్డి, డీసీపీ కోటిరెడ్డి నిమజ్జన ప్రక్రియను పర్యవేక్షించారు. చివరి రోజు శనివారం 7 వేల పైచిలుకు విగ్రహాలను నిమజ్జనం చేసినట్టు పోలీసులు తెలిపారు. వీటిలో 3 ఫీట్లకు తక్కువ ఉన్న విగ్రహాలు 5 వేల 200 కాగా, 3 ఫీట్లకు ఎక్కువ ఉన్న విగ్రహాలు 18 వందల వరకు ఉన్నాయన్నారు.

కొంపల్లి పురపాలక సంఘం పరిధిలో...

పేట్‌బషీరాబాద్, సెప్టెంబరు 6 (ఆంధ్రజ్యోతి): కొంపల్లి పురపాలక సంఘం పరిధిలోని కొంపల్లి, దూలపల్లి తుమ్మా, ఊరచెరువుల్లో చిన్న, పెద్ద విగ్రహాలు కలిపి మొత్తం 1200 వరకు నిమజ్జనం చేసినట్టు ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ రాఘవాచారి తెలిపారు.

●కుత్బుల్లాపూర్ వెన్నెలగడ్డ చెరువులో నిమజ్జనం చే సేందుకు యువజన సంఘాలు, వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు చిన్న, పెద్ద విగ్రహాలు కలిపి 5 వేలు నిమజ్జనం చేసినట్లు పేట్‌బషీర్‌బాద్ సీఐ విజయ్‌వర్ధన్ తెలిపారు.


బొజ్జగణపయ్యను నిమజ్జనం చేస్తున్న యువకులు


అపురూపా కాలనీలోని మండపం వద్ద భక్తులు..



సూరారం సిగ్నల్స్ వద్ద భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి స్వాగతం పోస్టర్‌ను ఏర్పాటు చేసిన రవి బృందం


వెన్నెలగడ్డ చెరువు వద్ద నిమజ్జనాన్ని పరిశీలిస్తున్న సీఐ విజయ్‌వర్ధన్ తదితరులు



కట్టమైసమ్మ చెరువు వద్ద నిమజ్జనాలను పర్యవేక్షిస్తున్న ఏసీపీ శంకర్‌రెడ్డి, సీఐ సుధీర్‌కృష్ణ

మండపాలను సందర్శించిన ఎమ్మెల్యే

నిజాంపేట, సెప్టెంబరు 6 (ఆంధ్రజ్యోతి) : నిజాంపేట కార్పొరేషన్ పరిధిలోని ప్రగతినగర్, బాచుపల్లి, నిజాంపేట ప్రాంతాల్లోని పలు డివిజన్లలో ఏర్పాటు చేసిన గణేశ్ మండపాలను ఉత్సవాల్లో చివరి రోజైన శనివారం ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ సందర్శించి పూజల్లో పాల్గొన్నారు. డివిజన్‌కు చెందిన బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు ఎమ్మెల్యే వెంట తిరుగుతూ గణనాథుడి ఆశీస్సులు తీసుకున్నారు. ఎమ్మెల్యేతో పాటు మాజీ డిప్యూటీ మేయర్ ధన్‌రాజు యాదవ్, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు రంగరాయప్రసాద్, మాజీ కార్పొరేటర్లు రవికిరణ్, సుజాత, రాఘవేంద్రరావు, నాయకులు సాంబశివారెడ్డి, స్వామి, ముత్యాలు, దివాకర్‌రెడ్డి, మధుసూదన్, పలు కాలనీ సంక్షేమ సంఘ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


3వ డివిజన్‌లో జరిగిన గణేష్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ తదితరులు

నేడు రిటైర్డ్ పోలీసు అధికారుల సంఘం సమావేశం

జీడిమెట్ల,సెప్టెంబరు 6 (ఆంధ్రజ్యోతి): మల్కాజిగిరి జిల్లా రిటైర్డ్ పోలీస్ ఆఫీసర్స్ అసోసియేషన్ సమావేశం ఆదివారం ఉదయం 10.30 గంటలకు షాపూర్‌నగర్‌లోని ఎంజే గార్డెన్స్‌లో నిర్వహించనున్నట్టు అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బృంగి గోవర్ధన్ ఒక ప్రకటనలో తెలిపారు. సంఘంలోని సభ్యులందరూ సమావేశానికి హాజరు కావాలని, కొత్తగా ఉద్యోగ విరమణ పొందిన వారిని కూడా సమావేశానికి తీసుకొని రావాలని ఆయన కోరారు.


సమావేశంలో మాట్లాడుతున్న లక్ష్మణ్ మాదిగ

'పెన్షన్‌దారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి'

షాపూర్‌నగర్, సెప్టెంబరు 6(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం పెన్షన్‌దారులకు ఇచ్చిన పెన్షన్ల పెంపు హామీని వెంటనే అమలు చేయాలని తిప్పారం లక్ష్మణ్ మాదిగ డిమాండ్ చేశారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఎంజే ఫంక్షన్ హాల్‌లో ఆదివారం పెన్షన్‌దారుల సదస్సు నిర్వహించనున్నట్టు శనివారం జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన తెలిపారు. ఆదివారం జరిగే సమావేశానికి పద్మశ్రీ మందకృష్ణ మాదిగ హాజరవుతారని, పెద్దఎత్తున పెన్షన్‌దారులు తరలి రావాలని కోరారు. కార్యక్రమంలో కళామండలి అధ్యక్షుడు ఎన్‌వై. అశోక్‌మాదిగ, ఎంఎస్‌పి పార్టీ జిల్లా ఇన్‌చార్జి కేశపాద రామచందర్, జిల్లా కో ఇన్‌చార్జి అరుణ్‌కుమార్, మాదిగల అధికార ప్రతినిధి సిల్వర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

గుడుంబా తయారీ కేంద్రంపై దాడి

● 8 లీటర్ల సరుకు స్వాధీనం, ఒకరి అరెస్టు

పేట్‌బషీరాబాద్, సెప్టెంబరు 6 (ఆంధ్రజ్యోతి): నిషేధిత గుడుంబాను తయారీ కేంద్రంపై పేట్‌బషీరాబాద్ పోలీసులు శనివారం దాడి చేశారు. ఈ సందర్భంగా 8 లీటర్ల గుడుంబాతో పాటు 2 కిలోల పటికను స్వాధీనం చేసుకున్నారు. ఒక మహిళను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సుభాష్‌నగర్ లాస్ట్‌బస్టాప్ ప్రాంతంలో నివాసముంటూ కూలీపని చేసుకుంటున్న ముదావత్ కృష్ణ భార్య ముదావత్ నీలిమ (35) కొంత కాలంగా తమ ఇంట్లో గుట్టుచప్పుడు కాకుం డా గుడంబా తయారుచేసి విక్రయిస్తోంది. పక్కా సమాచారం అందుకున్న ఎస్ఐ ఎ.రవీందర్ తన సిబ్బందితో కలిసి ఆమె ఇంటిపై దాడి చేసి 8 కిలోల గుడుంబాను, 2 కిలలో పటికను స్వాధీనం చేసుకున్నారు. నీలిమను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.


టెక్నాలజీపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ప్లాన్ ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ ప్రతినిధులు

టెక్నాలజీపై విద్యార్థులకు అవగాహన

కుత్బుల్లాపూర్, సెప్టెంబరు 6 (ఆంధ్రజ్యోతి) : కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలోని వాజ్‌పాయినగర్ పరిసర ప్రాంతాలకు చెందిన విద్యార్థులకు ప్లాన్ ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ప్రస్తుతం ఉపయోగిస్తున్న టెక్నాలజీతో కలుగుతున్న ప్రయోజనాలు, దుర్వినియోగంపై అవగాహన సదస్సు నిర్వహించారు. సెల్‌ఫోన్ కోసం వినియోగిస్తున్న 30 నిమిషాల సమయంలో 10 నిమిషాలు చదువుపై శ్రద్ధ పెడితే ప్రయోజకులవుతారని విద్యార్థులకు సూచించారు. యూట్యూబ్, ఫేస్‌బుక్ తదితర సోషల్ మీడియా ప్లాట్‌ఫాంల వల్ల కలిగే నష్టాలను వివరిస్తూ చిన్నారులను చైతన్యపరిచారు.


టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్

రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఘన విజయం: కూన

గాజులరామారం, సెప్టెంబరు 6 (ఆంధ్రజ్యోతి): టీపీసీసీ అధ్యక్షుడిగా బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్ ఎన్నికై ఏడాది పూర్తైన సందర్భంగా కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ శనివారం ప్రగతిభవన్‌లో ఆయనను కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీశైలంగౌడ్ మాట్లాడుతూ, రానున్న రోజుల్లో మహేష్ కుమార్‌గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం అవుతుందని, వచ్చే స్థానిక, మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో ఆయన అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందన్నారు. కార్యక్రమంలో ఏఐసీసీ కార్యదర్శి విశ్వనాథం, నాయకులు కత్తి వెంకట స్వామి, ఝాన్సీరెడ్డి పలువురు పాల్గొన్నారు.

అధ్వానంగా గిరినగర్ రోడ్లు

● కొత్త రోడ్లు వేయాలని

కాలనీ వెల్ఫేర్ అధ్యక్షుడి విజ్ఞప్తి

పేట్‌బషీరాబాద్, సెప్టెంబరు 6 (ఆంధ్రజ్యోతి): రంగారెడ్డినగర్ డివిజన్ గిరినగర్‌లోని నాలుగు వీధుల్లో రోడ్లు అధ్వానంగా ఉన్నాయని, కొత్త రోడ్లు వేయాలని మున్సిపల్ అధికారులకు వినతి పత్రం అందజేసినా పట్టించుకోవడం లేదని ఆప్రాంత వాసులు ఆరోపిస్తున్నారు. ఇక్కడి రోడ్లు గుంతలు పడి వృద్ధులు, చిన్నారులు నడవలేని పరిస్థితి ఉందని చెప్తున్నారు. సీసీ రోడ్ల పనులకు నిధులు మంజూరయ్యాయని అధికారులు రెండేళ్లుగా చెప్తున్నారు తప్ప పనులు మాత్రం ప్రారంభించడం లేదని గిరినగర్ వాసులు వాపోతున్నారు. నాలుగు రోడ్లను బాగు చేయాలని జోనల్ కమిషనర్, కుత్బుల్లాపూర్ మున్సిపల్ అధికారులకు ప్రజావాణిలో తాము వినతిపత్రాలు ఇచ్చి వస్తున్నాము తప్ప ప్రయోజనం ఉండటం లేదని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి రోడ్ల పనులు చేపట్టాలని గిరినగర్ వెల్ఫేర్ అధ్యక్షుడు గరిగే శేఖర్‌ముదిరాజ్ కోరారు.


వ్యాక్సిన్ వేస్తున్న కుక్కను పరిశీలిస్తున్న కమిషనర్ కృష్ణారెడ్డి

'పెంపుడు కుక్కలకు వ్యాక్సిన్ వేయించుకోవాలి'

పేట్‌బషీరాబాద్, సెప్టెంబరు 6(ఆంధ్రజ్యోతి): మన రాష్ట్రంను రేబిస్ ఫ్రీ తెలంగాణగా మార్చడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మున్సిపల్ కమిషనర్ ఎన్. కృష్ణారెడ్డి అన్నారు. కొంపల్లి మున్సిపల్‌లో బ్లూక్రాస్ ఆఫ్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో యాంటీరేబిస్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కమిషనర్ హాజరై ప్రసంగించారు. కొంపల్లి ప్రాంతాంలోని పెంపుడు కుక్కలకు యాంటీరేబిస్ వ్యాక్సిన్ ఇప్పించుకోవాలని కోరారు. అన్ని కాలనీల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో బ్లూక్రాస్ ఆఫ్ హైదరాబాద్ కొంపల్లి సెంటర్ డైరెక్టర్ కుమారి, మున్సిపల్ శానిటేషన్ ఇన్స్పెక్టర్ జానీ, ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ రాఘవాచారి, ప్రజలు పాల్గొన్నారు.


అన్నదానానికి కూరగాయలు తరుగుతున్న మహిళలు

స్వయంగా వండి వడ్డిస్తారు!

● అన్నదానంలో ఆదర్శంగా నిలుస్తున్న వినాయక యువజన సంఘం సభ్యులు

కుత్బుల్లాపూర్, సెప్టెంబరు 6 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ సర్కిల్ వాజ్‌పాయిన గర్‌కు చెందిన వినాయక యువజన సంఘం సభ్యులు వినాయక నవరాత్రి సందర్భంగా స్వయంగా వంట వండి అన్నదానం చేస్తూ ఇతరులకు ఆదర్శంగా నిలుస్తున్నారు. బలహీన వర్గాల కాలనీ అయినా వాజ్‌పాయినగర్‌లో ఎక్కువగా చిన్న చిన్న ఉద్యోగాలు, వ్యాపారాలు చేసుకుంటూ కుటుంబాలను పోషించుకొనేవారే ఎక్కువగా ఉంటారు. ఎప్పుడూ తమ తమ పనులతో బిజీగా ఉండే వీరు వినాయక నవరాత్రి ఉత్సవాల సమయంలో మాత్రం కలిసికట్టుగా ఉండి, ఎవరినీ చందాలు అడగకుండా ఉత్సవాలు జరుపుకుంటారు. అంతేకాదు.. వంట మాస్టర్లు, పనివాళ్లను పెట్టుకోకుండా అన్నదానం రోజున బస్తీలోని ప్రతి ఇంటి నుంచి ఒకరు చొప్పున వచ్చి వంటలను స్వయంగా వండి భక్తులకు వడ్డిస్తారు. ప్రతియేటా 500 మందికిపైగా ప్రజలకు అన్నదానం చేస్తుండటం విశేషం.


భోజనం వడ్డిస్తున్న మహిళలు

చెరువులో దూకిన వ్యక్తిని కాపాడిన హైడ్రా సిబ్బంది

హైదరాబాద్ సిటీ, సెప్టెంబరు 6 (ఆంధ్రజ్యోతి): ఆత్మహత్య చేసుకొనేందుకు చెరువులో దూకిన ఓ వ్యక్తిని హైడ్రా డీఆర్ఎఫ్ సిబ్బంది కాపాడారు. ఈ సంఘటన మేడ్చల్ జిల్లా దుండిగల్ చెరువు వద్ద శనివారం చోటు చేసుకుంది. మహ్మద్ రహీం(35) అనే వ్యక్తి సాయంత్రం చెరువు వద్ద నిమజ్జనం జరుగుతుండగా ఒక్కసారిగా అందులో దూకి ఆత్మహత్యకు ప్రయత్నించాడు. గమనించిన హైడ్రా డీఆర్ఎఫ్ వెంటనే అందులోకి దూకి ఆయనను రక్షించారు. కాగా, కుటుంబ తగాదాల కారణంగానే తాను ఆత్మహత్యకు యత్నించినట్లు రహీం చెప్పాడు. హైడ్రా సిబ్బంది అప్రమత్తతతో రహీం బతికాడని ఆయన కుటుంబ సభ్యులు తెలిపారు.



అనంత పద్మనాభస్వామి వ్రతంలో పాల్గొన్న భక్తులు

ఘనంగా అనంత పద్మనాభస్వామి వ్రతాలు

ఖైల్‌కాలనీ, సెప్టెంబరు 6(ఆంధ్రజ్యోతి): బీహెచ్ఈఎల్ టౌన్‌షిప్‌లోని సాయిబాబా ఆలయం, వెంకటేశ్వరస్వామి దేవాలయాల్లో శనివారం అనంత పద్మనాభ చతుర్థి పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాల్లో విశేష పూజలు, సామూహిక అనంత పద్మనాభస్వామి వ్రతాలు జరిగాయి. శ్రీనివాసుడి ఆలయంలో ఉదయం స్వామివారికి నిత్య అభిషేకం, అర్చనలతో పాటు విశేష హోమం నిర్వహించగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్

స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌దే విజయం: కూన

గాజులరామారం, సెప్టెంబరు 6 (ఆంధ్రజ్యోతి): టీపీసీసీ అధ్యక్షుడిగా బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్ ఎన్నికై ఏడాది పూర్తైన సందర్భంగా కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ శనివారం ప్రగతిభవన్‌లో ఆయనను కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీశైలంగౌడ్ మాట్లాడుతూ.. రానున్న రోజుల్లో మహేష్ కుమార్‌గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం అవుతుందని, వచ్చే స్థానిక, మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో ఆయన అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందన్నారు. కార్యక్రమంలో ఏఐసీసీ కార్యదర్శి విశ్వనాథం, నాయకులు కత్తి వెంకట స్వామి, ఝాన్సీ రెడ్డి పలువురు పాల్గొన్నారు.



వ్యాక్సిన్ వేస్తున్న కుక్కను పరిశీలిస్తున్న కమిషనర్ కృష్ణారెడ్డి

పెంపుడు కుక్కలకు వ్యాక్సిన్ వేయించాలి: బ్లూక్రాస్

పేట్‌బషీరాబాద్, సెప్టెంబరు 6(ఆంధ్రజ్యోతి): మన రాష్ట్రంను రేబిస్ ఫ్రీ తెలంగాణగా మార్చడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మున్సిపల్ కమిషనర్ ఎన్. కృష్ణారెడ్డి అన్నారు. కొంపల్లి మున్సిపల్‌లో బ్లూక్రాస్ ఆఫ్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో యాంటీరేబిస్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కమిషనర్ హాజరై ప్రసంగించారు. కొంపల్లి ప్రాంతంలోని పెంపుడు కుక్కలకు యాంటీరేబిస్ వ్యాక్సిన్ ఇప్పించుకోవాలని కోరారు. అన్ని కాలనీల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో బ్లూక్రాస్ ఆఫ్ హైదరాబాద్ కొంపల్లి సెం టర్ డైరెక్టర్ ఆర్‌ఎస్. కుమారి, మున్సిపల్ శానిటేషన్ ఇన్స్పెక్టర్ జానీ, ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ రాఘవాచారి, ప్రజలు పాల్గొన్నారు.



నృత్య ప్రదర్శన చేస్తున్న కళాకారులు

నాట్యం.. నయనానందకరం

మాదాపూర్, సెప్టెంబరు 6 (ఆంధ్రజ్యోతి): వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా శనివారం మాదాపూర్‌లోని శిల్పారామంలో నృత్య ప్రదర్శన నిర్వహించారు. మోహన మురళీ మ్యూజిక్ అండ్ డాన్స్ అకాడమీ తిరునగరి లలిత శిష్య బృందం వారి కూచిపూడి నృత్య ప్రదర్శన అందరిని ఆకట్టుకుంది. గణేశా స్తుతి, వినరో భాగ్యము, సుధా బ్రహ్మ, పరమ పురుషుడు, బ్రహ్మమొక్కటే, జనుత శబ్దం, జగడపు, వినాయక కౌతం, శ్రీమన్నారాయణ, గరుడగమనా అంశాలను హితవి, మహతి, కౌశిక దుర్గ, శ్రీనిధి, చిన్మయి, అక్షిత, ప్రసూనా, సాయి సన్నిధి, ప్రణవ, జాహ్నవి, త్రిశిక, సంజన, పూజితలు ప్రదర్శించి మెప్పించారు. ఉమా శంకర్, ప్రీతి ఆనందరావు ముఖ్య అతిథులుగా హాజరై కళాకారులను అభినందించారు.



విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు, కార్పొరేటర్ శ్రీనివాసరావు

విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు

కేపీహెచ్‌బీకాలనీ, సెప్టెంబరు 6 (ఆంధ్రజ్యోతి): స్నేహపూర్వక వాతావరణంలో విద్యార్థులు బాగా చదివి తల్లిదండ్రులు, కాలనీకి మంచి పేరు తీసుకురావడం పట్ల సంతోషంగా ఉందని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. శనివారం కేపీహెచ్‌బీ తొమ్మిదో ఫేజ్‌లోని విజయగణపతి ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో పది, ఇంటర్‌లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావుతో కలిసి ఎమ్మెల్యే ప్రతిభా పురస్కారాలు అందజేశారు. వినాయక చవితి ఉత్సవాల నేపథ్యంలో విద్యార్థుల్లో స్నేహపూర్వక పోటీ ఉండేలా చూడటం, ప్రతిభ కనబర్చిన వారిని ప్రోత్సహించడం మంచి పరిణామమని కమిటీ ప్రతినిధులను ఎమ్మెల్యే అభినందించారు.



దత్తసాయి ఎన్‌క్లేవ్‌లో పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గాంధీ



వివేకానందనగర్ సుమిత్రనగర్‌లో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



సీబీఆర్ ఎస్టేట్‌లో పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్ మంజులారఘునాథ్‌రెడ్డి

ఘన పూజలు.. అన్నదానాలు

శేరిలింగంపల్లి జోన్ బృందం, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): వినాయక నవరాత్రి వేడుకల్లో భాగంగా చందానగర్ డివిజన్ పరిధిలో శనివారం ఉత్సవాలు జోరుగా కొనసాగాయి. భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి నిమజ్జనాలు చేశారు. ఉదయం నుంచి రాత్రి వరకు పలు మండపాల్లో కాలనీవాసులు, అసోసియేషన్ సభ్యులు, రాజకీయ నాయకులు పూజలు చేశారు. పలు కాలనీలలో అన్నప్రసాద వితరణ చేశారు. లడ్డూల వేలంలో పోటీపడి దక్కించుకున్నారు. చందానగర్ డివిజన్ హుడాఫేజ్-2 కాలనీలో శివశక్తి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి పెద్ద లడ్డూను ఎస్ఎల్ఎన్ బిల్డ్ కామ్ మేనేజింగ్ డైరెక్టర్ సుబ్బారావు రూ.6లక్షల 25 వేలకు దక్కించుకున్నారు. చిన్న లడ్డూను అర్ట్ మంకీస్ సభ్యుడు రూ.4లక్షల 10వేలకు దక్కించుకున్నారు. శేరిలింగంపల్లి డివిజన్ రాజీవ్ గృహకల్పలో 10 అపార్ట్‌మెంట్ వద్ద వినాయకుని అన్నప్రసాద వితరణ చేశారు. సీబీఆర్ ఎస్టేట్ ఎన్‌క్లేవ్, కేఎస్ఆర్ ఎన్‌క్లేవ్, విద్యానగర్, భవానీపురం, శంకర్‌నగర్ కాలనీలలోని మండపాల్లో కార్పొరేటర్ మంజులారఘునాథ్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ పూజలు చేశారు.

హైదర్‌నగర్, సెప్టెంబరు 6(ఆంధ్రజ్యోతి): గణేశ్ నవరాత్రి వేడుకల్లో భాగంగా గణనాథుడికి ప్రజలు భక్తిశ్రద్ధలతో పూజలు చేస్తున్నారు. నిమజ్జనాలు, అన్నదాన కార్యక్రమాలు, లడ్డూ వేలాలతో ఎక్కడ చూసినా సందడి వాతావరణం నెలకొంది. వివేకానందనగర్ ఈనాడు కాలనీలో రాష్ట్ర ఓసీ సంఘం ప్రధాన కార్యదర్శి భాస్కర్‌రెడ్డి గణనాథుడికి ప్రత్యేక పూజలు చేశారు. ఆల్విన్‌కాలనీ డివిజన్‌లో కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్, వివేకానందనగర్ సుమిత్రనగర్‌లో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పూజలు చేశారు. చైతన్యనగర్‌లో గణనాథుడి మండపంలో నిర్వహించిన కుంకుమార్చన కార్యక్రమంలో కార్పొరేటర్ మాధరం రోజాదేవి, ఆదిత్యనగర్‌లో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఎర్రబెల్లి సతీష్‌రావు స్వామివారికి పూజలు చేశారు.



జగద్గిరిగుట్టలో గణనాథుడి పూజల్లో పాల్గొన్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్



వివేకానందనగర్ ఈనాడు కాలనీలో గణపతి మండపం వద్ద భక్తులకు భోజనం వడిస్తున్న రాష్ట్ర ఓసీ సంఘం ప్రధాన కార్యదర్శి భాస్కర్‌రెడ్డి



గచ్చిబౌలిలో గణపతి పూజల్లో పాల్గొన్న కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి



శివశక్తి యూత్ అసోసియేషన్ లడ్డూను దక్కించుకున్న సుబ్బారావుతో ఉరిటి వెంకట్రావు



చైతన్యనగర్‌లో గణపతి పూజల్లో పాల్గొన్న కార్పొరేటర్ మాధవరం రోజాదేవి



రాజీవ్‌గృహకల్పలో అన్నదానంలో భక్తులు



చక్రధారికాలనీలో గణనాథుడి పూజల్లో పాల్గొన్న బీఆర్ఎస్ నేత ఎర్రబెల్లి సతీష్‌రావు

పూజలు చేసిన ఎమ్మెల్యే..

మియాపూర్, సెప్టెంబరు 6 (ఆంధ్రజ్యోతి): జీవితంలో ఎదురయ్యే విఘ్నాలను తొలగించి విజయాలను దరిచేర్చేవాడు వినాయకుడు అని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా హఫీజ్‌పేట్ భాను టౌన్‌షిప్, జనప్రియ కాలనీ, అంబేడ్కర్‌నగర్ కాలనీల్లోని మండపాల్లో ఆయన పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీల అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.



మాతృశ్రీనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక లడ్డూను రూ.6.11లక్షలకు దక్కించుకున్న సాయినేని లోకేష్



నల్లగండ్ల శివాలయం వద్ద గణనాథుడి లడ్డూను రూ.4.17లక్షలకు దక్కించుకున్న బొల్లంపల్లి రాంరెడ్డి

19 ఏళ్లకే పైలట్

- కమర్షియల్ పైలట్‌గా అర్హత సాధించిన అభిలాష్

ఖైల్‌కాలనీ, సెప్టెంబరు 6 (ఆంధ్రజ్యోతి): కృషి, పట్టుదల ఉంటే సాధించలేనిది ఏదీ ఉండదని నిరూపించాడు 19ఏళ్ల యువకుడు. కఠినమైన శిక్షణను పూర్తి చేసి 19 ఏళ్లకే కమర్షియల్ పైలట్‌గా అర్హత సాధించాడు. మెదక్ జిల్లా దుబ్బాక మండలం లచ్చపేట గ్రామానికి చెందిన శ్రీనివాస్ బీహెచ్ఈఎల్ పరిశ్రమలోని 01 బ్లాక్ రోటర్ షాప్ విభాగంలో పనిచేస్తున్నారు. శ్రీనివాస్ పెద్ద కుమారుడు అభిలాష్(19) బీహెచ్ఈఎల్ టౌన్‌షిప్‌లోని భారతీయ విద్యాభవన్స్ పాఠశాలలో పదవ తరగతి వరకు చదివి అనంతరం శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో 2023లో ఎంపీసీ పూర్తి చేశాడు.చిన్నతనం నుంచే హుషారుగా ఉంటూ క్రీడల్లో సత్తాచాటడంతో పాటు అన్ని రంగాలపై ఆశక్తి కనబర్చడంతో తల్లిదండ్రులు సైతం ప్రోత్సహించారు. దీంతో క్రికెట్‌లో రాష్ట్ర స్థాయిలో మంచి గుర్తింపు సాధించాడు. కాగా పైలట్ దుస్తులు,



పైలట్ బ్యాడ్జ్‌ను అందిస్తున్న శిక్షణ కేంద్రం నిర్వాహకులు

ఆ దర్పం, నిత్యం ఎగురుతున్న విమానాలను చూడడం, ప్రతీ ఒక్కరు పైలట్‌లను గొప్పగా గౌరవించడం చిన్నతనం నుండే అభిలాష్‌ను ఆకర్షించింది.

తల్లిదండ్రుల ప్రోత్సాహంతో..

అభిలాష్ ఆకాంక్షను నెరవేర్చేందుకు తల్లిదండ్రులు సహకరించి ప్రోత్సహించడంతో నేడు కమర్షియల్ పైలట్‌గా అర్హత సాధించాడు. డీజీసీఏ(డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్) నిర్వహించిన అర్హత పరీక్షలను రాసి ఉత్తీర్ణత సాధించాడు. కమర్షియల్ పైలట్ కావాలంటే సివిల్ ఏవియేషన్ జనరల్ పెట్టే పరీక్షలు పాసవ్వడంతో పాటు శారీరక, మానసిక పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించాలి. దీంతో శ్రీలంక దేశంలో పేరొందిన రెడ్ బెర్డ్ ఏవియేషన్ అకాడమీలో శిక్షణలో చేరాడు. థియరీ పూర్తి చేశాక, విమానం నడిపే అనుభవం కోసం రెడ్‌బర్డ్ ఏవియేషన్ అకాడమీలో చేరి 15నెలల పాటు శిక్షణ తీసుకుని 200గంటల పాటు విమానం నడిపే అనుభవాన్ని సాధించాడు. చివరగా ఎగ్జామ్ రాసి 200గంటల ఫ్లయింగ్ అవర్స్‌తో కమర్షియల్ పైలెట్‌గా అర్హతను సాధించాడు. కార్మికుడి కుమారుడు చిన్నవయస్సులోనే పైలెట్‌గా విజయం సాధించడం పట్ల బీహెచ్ఈఎల్ యాజమాన్యం, తోటి కార్మికులు అభినందనలు తెలిపారు. అభిలాష్ సాధించిన విజయానికి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.



తల్లిదండ్రులతో అభిలాష్



సమావేశంలో మాట్లాడుతున్న లక్ష్మణ్ మాదిగ

'పెన్షన్‌దారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి'

షాపూర్‌నగర్, సెప్టెంబరు 6(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం పెన్షన్‌దారులకు ఇచ్చిన పెన్షన్ల పెంపు హామీని వెంటనే అమలు చేయాలని తిప్పారం లక్ష్మణ్ మాదిగ డిమాండ్ చేశారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఎంజే ఫంక్షన్ హాల్‌లో ఆదివారం పెన్షన్‌దారుల సదస్సు నిర్వహించనున్నట్లు శనివారం జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన తెలిపారు. ఆదివారం జరిగే సమావేశానికి పద్మశ్రీ మందకృష్ణ మాదిగ హాజరవుతారని, పెద్దఎత్తున పెన్షన్‌దారులు తరలి రావాలని కోరారు. కార్యక్రమంలో కళామండలి అధ్యక్షుడు ఎస్‌వై. అశోక్‌మాదిగ, ఎంఎస్‌పి పార్టీ జిల్లా ఇన్‌చార్జి కేశపాద రామచందర్, జిల్లా కో ఇన్‌చార్జి అరుణ్‌కుమార్, మాదిగల అధికార ప్రతినిధి సిల్వర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

చెరువులో దూకిన వ్యక్తిని కాపాడిన హైడ్రా సిబ్బంది

హైదరాబాద్ సిటీ, సెప్టెంబరు 6 (ఆంధ్రజ్యోతి): ఆత్మహత్య చేసుకొనేందుకు చెరువులో దూకిన ఓ వ్యక్తిని హైడ్రా డీఆర్ఎఫ్ సిబ్బంది కాపాడారు. ఈ సంఘటన మేడ్చల్ జిల్లా దుండిగల్ చెరువు వద్ద శనివారం చోటు చేసుకుంది. మహ్మద్ రహీం(35) అనే వ్యక్తి సాయంత్రం చెరువు వద్ద నిమజ్జనం జరుగుతుండగా ఒక్కసారిగా అందులో దూకి ఆత్మహత్యకు ప్రయత్నించాడు. గమనించిన హైడ్రా డీఆర్ఎఫ్ వెంటనే అందులోకి దూకి ఆయనను రక్షించారు. కాగా, కుటుంబ తగాదాల కారణంగానే తాను ఆత్మహత్యకు యత్నించినట్లు రహీం చెప్పాడు. హైడ్రా సిబ్బంది అప్రమత్తతతో రహీం బతికాడని ఆయన కుటుంబ సభ్యులు తెలిపారు.

నేడు రిటైర్డ్ పోలీసు అధికారుల సంఘం సమావేశం

జీడిమెట్ల,సెప్టెంబరు 6 (ఆంధ్రజ్యోతి): మల్కాజిగిరి జిల్లా రిటైర్డ్ పోలీస్ ఆఫీసర్స్ అసోసియేషన్ సమావేశం ఆదివారం ఉదయం 10.30 గంటలకు షాపూర్‌నగర్‌లోని ఎంజే గార్డెన్స్‌లో నిర్వహించనున్నట్లు అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బృంగి గోవర్ధన్ ఒక ప్రకటనలో తెలిపారు. సంఘంలోని సభ్యులందరూ సమావేశానికి హాజరు కావాలని, కొత్తగా ఉద్యోగ విరమణ పొందిన వారిని కూడా సమావేశానికి తీసుకొని రావాలని ఆయన కోరారు.



చందానగర్‌లో నిమజ్జనానికి తరలివెళ్తున్న వినాయకుడు



గోపీ చెరువు వద్ద నిమజ్జనానికి సిద్ధమవుతున్న గణనాథుడు

గంగమ్మ ఒడికి గణేశుడు

గచ్చిబౌలి, సెప్టెంబరు 6 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలో వినాయక నిమజ్జన వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గణపతి విగ్రహాలు ప్రతిష్ఠించి 11రోజుల పాటు భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. శనివారం మధ్యాహ్నం నుంచి ఘనంగా నిమజ్జనాలు నిర్వహించారు. సాయంత్రం 7గంటల వరకు శేరిలింగంపల్లి నియోజకవర్గంలో దుర్గంచెరువు, మల్కంచెరువు, గోపిచెరువు, నల్లగండ్ల చెరువు, గోపన్‌పల్లి చాకలివానికుంటలో సుమారు 8,387 విగ్రహాలను నిమజ్జనం చేశారు. మూడు అడుగుల పైన ఉన్న విగ్రహాలను మాత్రమే లెక్కించామని శనివారం అర్ధరాత్రికి పదివేలు దాటవచ్చని అధికారులు అంచనా వేశారు. కొండాపూర్, నల్లగండ్ల, గోపన్‌పల్లి, మాదాపూర్, గచ్చిబౌలి, మియాపూర్, చందానగర్ నుంచి భక్తులు గణపతులను నిమజ్జనాలకు తరలించారు.

కట్టుదిట్టమైన భద్రత..

నిమజ్జనాలు పెద్దఎత్తున జరుగుతుండటంతో శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలోని నల్లగండ్ల పెద్దచెరువు, గోపిచెరువు, చాకలివాని కుంట, దుర్గంచెరువు, మల్కంచెరువు, గోపన్‌పల్లి చెరువు వద్ద అధికారులు భారీ ఏర్పాట్లు చేశారు. నిమజ్జనాలకు తరలివచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా విద్యుత్ దీపాలు, మెడికల్‌క్యాంప్, తాగునీరు తదితర సౌకర్యాలు కల్పించారు. ఎప్పటికప్పుడు పూజాసామగ్రిని తరలిస్తున్నారు. జోనల్ కమిషనర్ హేమంత్ బోర్ఖడే, ఉపకమిషనర్ ప్రశాంతి, ఇంజనీరింగ్, పారిశుధ్య, పోలీస్ శాఖ వారికి కేటాయించిన ప్రాంతాల్లో విధులు నిర్వహించారు. ఆదివారం ఉదయం 4గంటల వరకు నిమజ్జనాలు జరగవచ్చని అధికారులు వెల్లడించారు.



లింగంపల్లిలో నిమజ్జనానికి వెళ్తున్న గణేశుడు



గణేశుడిని నిమజ్జనం చేస్తున్న దృశ్యం

గుడుంబా తయారీ కేంద్రంపై దాడి

- 8 లీటర్ల సరుకు స్వాధీనం, ఒకరి అరెస్టు

పేట్‌బషీరాబాద్, సెప్టెంబరు 6 (ఆంధ్రజ్యోతి): నిషేధిత గుడుంబాను తయారీ కేంద్రంపై పేట్ బషీరాబాద్ పోలీసులు శనివారం దాడి చేశారు. ఈ సందర్భంగా 8 లీటర్ల గుడుంబాతో పాటు 2 కిలోల పటికను స్వాధీనం చేసుకున్నారు. ఒక మహిళను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సుభాష్‌నగర్ లాస్ట్ బస్టాప్ ప్రాంతంలో నివాసముంటూ కూలీపని చేసుకుంటున్న ముదావత్ కృష్ణ భార్య ముదావత్ నీలిమ (35) కొంత కాలంగా తమ ఇంట్లో గుట్టుచప్పుడు కాకుం డా గుడంబా తయారుచేసి విక్రయిస్తోంది. పక్కా సమాచారం అందుకున్న ఎస్ఐ ఎ.రవీందర్ తన సిబ్బందితో కలిసి ఆమె ఇంటిపై దాడి చేసి 8 కిలోల గుడుంబాను, 2 కిలలో పటికను స్వాధీనం చేసుకున్నారు. నీలిమను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.



పోలీసులు స్వాధీనం చేసుకున్న గుడుంబా, నిందితురాలు